
కథ

**-డబ్బీరు శివకుమార్**



# తొలి చూపే తోరణం

భరత్ బస్ దిగి ఆ ఊరికి ఉన్న ఒకే ఒక్క మెయిన్‌రోడ్డులో అడుగు పెట్టేడో లేదో అప్పటిదాకా చండప్రచండంగా మండిన సూర్యుడు హఠాత్తుగా మెజార్టీ కోల్పోయిన ముఖ్యమంత్రిలా చల్లబడిపోయి మబ్బుల మాటున ముఖం చాటేశాడు. అప్పుడే పవర్‌లోకి వచ్చిన చల్లటి పిల్లగాలులకి మద్దతుగా చెట్లు, చేమలు ఆనందంగా తలలూపుతున్నాయి. ఒక్కసారిగా వాతావరణంలో వచ్చిన ఆ ఆహ్లాదకరమైన మార్పు శుభసూచకంగా అనిపించిందేమో భరత్ నడకలో హుషారు పెరిగింది.

భరత్ వాళ్ల నాన్నగారి బాల్యమిత్రుడు రామారావుగారి ఏకైక పుత్రిక హిమబిందుని పెళ్లిచూపులు చూడడానికి వైజాగ్ నుంచి ఒక్కడే గోపాలపురం వచ్చాడు. పెద్ద పటాలంలా పటాటోపంతో ఆ చిన్న ఊళ్లో దిగడం, పెళ్లిచూపుల పేరుతో ఆ అమ్మాయిని అందరూ శల్యపరీక్ష చేయడం, కట్నాలూ, కానుకలు అంటూ దేబిరించడం, భరత్‌కి ఎంతమాత్రం నచ్చవు. ఒకవేళ ఏ కారణంగానైనా సంబంధం కుదరకపోతే చుట్టుపక్కలవాళ్లు తీసే ఆరాలకి ఆ అమ్మాయి మనసెంత బాధపడుతుంది? అందుకే ప్రచారం లేకుండా ఉండాలని తనొక్కడే బయల్దేరాడు భరత్. రామారావుగారికి కూడా తెలీదు భరత్ ఇవాళ వస్తున్నట్టు.

ఎప్పుడో చిన్నప్పుడు తిరిగిన ఆ ఊరిని కాస్త కాస్తగా గుర్తుతెచ్చుకుంటూ నడుస్తున్న భరత్ తను, ఐదు ఆరు క్లాసులు చదివిన హయ్యర్ సెకండరీ స్కూలు ఎదురవ్వగానే ఒక్కసారి ఆగిపోయి స్కూల్‌ని నిశితంగా పరికించసాగేడు. పాపం! స్కూలు బిల్డింగ్ కూలకపోతే చాలన్నట్టుంది. గోడల మధ్య బీటల్లో మొలుచుకొచ్చిన మొక్కలు... అవే పాతకాలం కుర్చీలు... బల్లలు... ఈ ప్రభుత్వాలికి ఏం పట్టదా అసలు? మినిస్టర్లకీ, ఎమ్మెల్యేలకీ కావాలి కుషన్ చైర్స్, చదువు చెప్పే టీచర్లకి మాత్రం...

తన ఆలోచనలు తనకే ఎబ్బెట్టుగా అన్పించాయి భరత్‌కి. ఏం? ప్రభుత్వాలే పట్టించుకోవాలా? రెండేళ్ల పాటు తనకి విద్య నేర్పిన స్కూల్‌ని తను పట్టించుకోవచ్చు కదా! పూర్వ విద్యార్థులంతా సంఘాలుగా ఏర్పడి తలో చెయ్యీ వేస్తే స్కూల్ మాత్రమేనా ఊరినే అభివృద్ధి

చెయ్యవచ్చు. అప్పుడు ప్రభుత్వం స్పందించకేం చేస్తుంది? తను ఈరోజు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా నెలకి నలభై వేలు సంపాదిస్తున్నాడంటే అది ఇలాంటి విద్యాలయాల చలవ కాదా! ఏరుదాటి తెప్ప తగలేసినట్టు ఈ స్కూల్‌ని తానెలా మర్చిపోయాడు? యస్. ఏదో ఒకటి చెయ్యాలి. 'సంపాదనలో కొంతైనా వెచ్చించి ఈ స్కూల్‌కి నాలుగు కుర్చీలు, బల్లలైనా కొన్నాకే ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు తనకి వస్తుంది' అనుకుంటూ నిర్మాణాత్మకమైన ఆలోచనలకి నిర్ణయాత్మకమైన ప్రణాళికలు వేసుకుంటూ అలా అలా నడుస్తూనే ఎవరో తీసుకెళ్లినట్లు సరిగ్గా శివాలయం వీధిలోని చిట్టచివరి ఇల్లు- ఒకప్పుడు తామున్న ఆ డాబా ఇల్లున్న ప్రదేశం చేరుకున్నాడు భరత్.

పెద్ద ప్రహరీ... ముందర విశాలమైన తోట, తోటలో రకరకాల పళ్ల చెట్లు, పూలమొక్కలు... వాటి మధ్య ఓ విలాసవంతమైన భవంతీ కంటికింపుగా కనిపించాయి. ఆ ఇంటికి రెండు పోర్షన్‌లనీ, అందులో ఒక దాంట్లో తాము ఉండేవాళ్లమనీ నాన్నగారు చెప్పారు. పూర్వీకుల ద్వారా సంక్రమించిన ఆ పాత ఇంటిని కూలగొట్టి రామారావుగారు ఈ భవంతిని నిర్మించారని నాన్నకింకా తెలీదు. ఆ ఇంటినీ, ఇంటి ముందర కొత్త పెళ్లికూతురులా ముస్తాబైన శాంట్రో కారునీ చూస్తే 'సత్తెకాలపు' రామారావుగారు బాగానే సంపాదించేరని అర్థమవుతోంది.

భరత్ తండ్రి విశ్వనాథంగారు, రామారావుగారు ఆ ఊళ్లో ఒకే ఆఫీసులో రెండేళ్లు కలని పనిచేశారు. పైగా బాల్య స్నేహితులు. రామారావుగారి అమ్మాయి హిమబిందు భరత్ కన్నా నాలుగేళ్లు చిన్నది. ఇద్దరూ కలిసి ఆ తోటలో ఆడుకున్న చిన్ననాటి దృశ్యాలు అస్పష్టంగా మదిలో మెదులుతుండగా, వారం క్రితం తనకీ నాన్నగారికీ మధ్య జరిగిన సంభాషణ భరత్ గుర్తు చేసుకున్నాడు.

"నా బాల్య స్నేహితుడు రామారావనీ, నాలాగే సత్తెకాలం మనిషి. రిటైరైపోయి ప్రస్తుతం సొంత ఊళ్లో ఉంటున్నాడు. మొన్న అనుకోకుండా చినవాల్తేరు సెంటరులో కలిశాడురా. నాలాగే వాడిది మిడిల్‌క్లాస్ బ్యాక్‌గ్రౌండ్. మంచివాడు. నిజాయితీపరుడు. వాడికి ఆడపిల్ల పుట్టేసరికి, తన జీత భత్యాల్తో ఆ పిల్లని పెంచి పెళ్లెలా చేస్తానా అని అప్పట్లోనే బెంగపడిపోతుంటే "అమ్మాయి పుట్టిందని నువ్వేం లంచాలు మింగక్కర్లేదురా. నా కొడుక్కి కాణీ కట్నం లేకుండా మీ అమ్మాయిని చేస్కుంటాలే" అని సరదాగా జోక్ చేసేవాడిని.

మొన్న మేము కలిసినపుడు మాటల్లో నీ విషయం చెప్పేసరికి ఎగిరి గంతేశాడు. అప్పట్లో నేనన్న మాటలు గుర్తు చేసి "ఒరే! మనిద్దరం బంధువులం కావాలి. మా అమ్మాయి కుందనపు బొమ్మలాగుంటుంది. అర్జెంటుగా నువ్వు, మా చెల్లాయి, మీవాణ్ని తీస్కుని పెళ్లి చూపులకి వచ్చెయ్యండి" అని మొహమాట పెట్టేశాడు. అమ్మాయి ఎం.సి.ఎ చేసిందట. ప్రస్తుతం గోపాలపురంలోనే ఉందట. ఓసారి ఆ పిల్లని చూసొద్దామా? బలవంతం ఏమీ లేదు. పిల్ల నీకు నచ్చితేనే!" అన్నారు నాన్న నవ్వుతూ.

"అలాగే నాన్నా. నాకేం రంభ, ఊర్వశీ అఖ్ఖర్లేదు. మనలో కలసిపోయి మిమ్మల్ని, నన్ను బాగా చూస్కుంటే చాలు. కట్నకానుకలు ప్రసక్తి ఎలాగా లేదు. కాకపోతే అందరం వెళ్లి చూసి హడావిడి చేసేకన్నా ముందు నేనొక్కడినీ వెళ్లి చూసొస్తే బావుంటుందేమో. ఆ అమ్మాయికి నేనూ నచ్చాలిగా..." అంటూ నసిగేడు భరత్. ఈ ఐడియా బాగుందని విశ్వనాథంగారు, వసుంధరగారు కూడా ఓటు వేయడంతో భరత్ గోపాలపురం ప్రయాణం ఖరారైంది.

గేటు తీసుకుని తోటలోకి ప్రవేశించిన భరత్, దూరంగా జామచెట్టు దగ్గర కనిపించిన సమ్మోహన దృశ్యానికి అచ్చెరువొందుతూ, ఛాన్స్ మిస్ అవ్వకూడదన్నట్టు పక్కనే ఉన్న గున్నమామిడి గుబురు వెనకాల నక్కేడు.

జామచెట్టుకి కట్టిన ఉయ్యాల మీద ఉల్లాసంగా ఊగుతోంది ఓ ఇరవై, ఇరవై రెండేళ్ల నిండు జవ్వని. నెమలి కంఠం రంగు ఓణీ, ముదురు నీలం రంగు పరికిణీ, జాకెట్, జడలో సన్నజాజులు, కాళ్లకి వెండి పట్టీలతో ముద్దొస్తుంది. ఆ కోలముఖం మీద అల్లరిగా ముసురుకున్న ముంగురులు, కలువల్లాంటి కన్నుల వెనుక ఏవో కనిపించని అల్లర్లు, రెపరెపలాడుతున్న ఓణీ మాటున కువకువలాడుతున్న జంటపావురాల్లాంటి పరువాలు, ఉయ్యాల ఊపుకి స్థానభ్రంశం చెందకుండా లంగాని కాళ్ల మధ్య పట్టి ఉంచడంతో స్పష్టంగా తెలుస్తున్న పరువాల బిగువులు చూస్తుంటే భరత్‌కి మతిపోతోంది. ఎప్పుడో చిన్నప్పుడు చూసిన బిందు ఈరోజు కళ్లముందు పరువాల విందు

## చెంప ఛెళ్లుమంది

కత్రినా కైఫ్- అక్షయ్ కుమార్ చెంపని ఛెళ్లుమనిపించిందిట తెలుసా? నిజంగా అనుకునేరు. సినిమా కోసమే లెండి. వీళ్లిద్దరూ కలిసి నటించిన 'వెల్కమ్' సినిమా ఈమధ్యనే రిలీజైంది కదా. ఇందులో ఓ సీనులో అక్షయ్ చెంప మీద కత్రినా కొట్టాలి. ఎన్ని టేకులు తీసినా సహజంగా రావడం లేదట. అంతే, విసిగిపోయిన అక్షయ్- కాస్త చిరాగ్గానే 'అమ్మా తల్లీ కాస్త గట్టిగా నిజంగానే నా చెంప పగలగొట్టమ్మా, ఏం పర్వాలేదు' అనేసరికి కత్రినా నిజంగానే అక్షయ్ చెంప పేలగొట్టిందిట. ఆ తర్వాత పాపం కత్రినా తను చేసిన పనికి అక్షయ్‌కి సారీ చెప్పింది లెండి. 'టేకిటీజీ యార్' అని అక్షయ్ అనేవరకూ ఆమెకి మనశ్శాంతి లభించలేదట.



చేస్తుంటే... 'ఇంత రసవత్తరంగా మా వంశంలో ఎవరి పెళ్లిచూపులూ జరిగి ఉండవు' అనుకున్నాడు పరవశంగా.

ఉయ్యాల ఊగుతూనే యధాలాపంగా గున్నమామిడి గుబురుకేసి చూపు సారించిన ఆ అమ్మాయి, చెట్టు నీడన తచ్చాడుతున్న భరత్‌ని చూసి భయం, ఆశ్చర్యం ముసురుకొనగా ఉయ్యాల మీంచి ఒక్క దూకు దూకింది.

"ఎ...ఎ... ఎవరు నువ్వు?" అంది మేకపోతు గాంభీర్యంతో.

"దొంగనేం కానులే భయపడకు. ఉయ్యాల ఊగుతూ ఎంజాయ్ చేస్తున్నావు కదా ఎందుకు డిస్టర్బ్ చేయడం అని చెట్టు వెనకాల వెయిట్ చేస్తున్నాలే!" ఆమెని చూడగానే చిన్ననాటి చిలిపి భరతుడైపోయాడతను.

"గొప్పగా వెయిట్ చేస్తున్నావ్‌గానీ ముందు నువ్వెవరో, ఇక్కడ నీ పనేంటో అది చెప్పు" అతను మెత్తగా మాట్లాడుతుండడంతో ధైర్యం తెచ్చుకుని నిలదీసిందామె.

తనని తాను పరిచయం చేస్కుని, రామారావుగారికి, తన తండ్రికీ ఉన్న స్నేహం గురించి టూకీగా చెప్పి, ఆఖరుకి తను వచ్చిన పని గురించి కొంటెగా హింట్ ఇచ్చాడు. "పెళ్లికెదిగిన పిల్ల ఉందన్నారు కదా ఓ చూపు చూసి పోదాం అని ఇలా వచ్చాన్లే" అంటూ.

ఆ మాటలు వింటూనే ఒక్క క్షణం అవాక్కైంది ఆ అమ్మాయి. అంతలోనే ఏదో అర్థమైనట్టు కొంటెగా నవ్వుతూ "ఇందాకట్నుంచి నక్కి నక్కి చూసింది చాలుగానీ ఇంతకీ మీ నామధేయం, ఉద్యోగ వివరాలు గట్రా!" అంటూ ఆర్థోక్తిగా అడిగింది తోటలో ఉన్న ఓ సిమెంట్ దిమ్మ మీద రాణీలా సెటిలవుతూ.

"నాపేరు భరత్‌లెండి. ఏదో చిన్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఉజ్జోగం చేస్కుంటున్నా" అన్నాడు భరత్ ఎల్.కె.జి పిల్లవాడిలా ఆమె ముందు చేతులు కట్టుకు నిలబడి.

"నమ్మాలా! సరే! ఇంజనీరే అనుకుందాం. ఈ హిమబిందు ది గ్రేట్‌ని చేస్కోవాలంటే ఆ ఒక్క అర్హతా చాలదే! ఎనీ హాబీస్" దర్పంగా అంది ఆ పిల్ల.

"కథలూ, కవితలూ గట్రా రాస్తుంటాన్లెండి!" నమ్రతగా అన్నాడు భరత్.

వెంటనే పూలబంతిలా ఒక్కసారి ఎగిరి గంతేస్తూ "ఒహ్! నాకు కవిత్వం అంటే ప్రాణం తెల్సా! సో యువార్ సెలెక్టెడ్ మిస్టర్ భరత్. యు గాట్ నైన్‌టీ అవుటాఫ్ హండ్రెడ్!" అంటూ కొంటెగా నవ్వుతున్న ఆమె వాలకం చూసి మొదటిసారిగా అనుమానం పొడసూపింది భరత్‌లో. ఏవిటీ! మరీ సిగ్గు బిడియం లేకుండా "యువార్ సెలెక్టెడ్!" అంటుందేంటి ఏదో ఆఫీసర్‌లా! కొంపదీసి వేపకాయంత వెర్రిగానీ లేదు కదా ఆ అందంతో బాటు అని తర్జనభర్జన పడుతుండగానే హాల్ తలుపులు నెమ్మదిగా తెరుచుకున్నాయి. తెల్లటి లాల్చీ పైజమాల్లో రామారావుగారు.

"ఏవిటే సౌందర్యా? ఎవర్నీ ఆటపట్టిస్తున్నావ్!" అంటూ.

భరత్ ముఖంలో ఒక్కసారిగా రంగులు మారేయి. "అంటే! ఈమె బిందు కాదా? మరి అలా చెప్పిందేం? కలవరాన్ని దాచుకుంటూ స్వపరిచయం చేసుకున్నాడు. రామారావుగారు మహదానందపడిపోతూ "అదేంటోయ్ ఒక్కడివీ వచ్చావ్? నాన్న రాలేదా? ఫోన్ చేస్తే కారు తెచ్చేవాణ్నిగా!" అంటూ అప్పుడే అల్లుడి మర్యాదలు ప్రారంభించేస్తూ లోపలికి తీసుకెళ్లారు. భార్యకి పరిచయం చేశారు భరత్‌ని.

"అది సౌందర్య అనీ మా తమ్ముడి కూతురులే.



వట్టి గడుగ్గాయి. దాని మాటలు పట్టించుకోకు. నువు చిన్నప్పుడు చదివిన స్కూల్‌కి వాళ్ల నాన్నే హెడ్‌మాస్టారు ప్రస్తుతం."

భరత్‌కి ఇదేం వినబడడం లేదు. "మైగాడ్! సౌందర్యా! ఎంత మోసం చేశావ్! కాబోయే బావగారితో అప్పుడే మరదలి సరసం మొదలెట్టేశావా! ఆ సంగతి ముందే చెప్పచ్చుకదా! ఈ ఆడపిల్లలింతే. మగాళ్ల లేత మనసుల్తో ఆడుకుని వదిలేస్తారు. ఒంటరిగా పెళ్లి చూపులకి వస్తే ఇలాగే ఉంటుంది మరి! సౌందర్యే మనసంతా పరుచుకుందే. ఇప్పుదేం చేయాలి!" పరిపరి విధాల అతని మనసులో సుళ్లు తిరుగుతున్న ఆలోచనలు. అంతలోనే విజ్ఞత మేల్కొంది.

"ఒరే ఫూల్! బిందుని చూడ్డానికి వచ్చి సౌందర్యతో సెటిలయితే ఇంక నాన్నగారి మాటకి నువ్వేం విలువిచ్చినట్టు! నిమిషాల్లో ఆమెని ప్రేమించేశానంటే నేన్నమ్మను. సౌందర్యని మనసులోంచి నెట్టేసి బిందు మీద లగ్నం చెయ్యి!" అని అంతరాత్మ చేసిన హితబోధ ముందు బుద్ధిగా తలూపేడు భరత్.

అంతలో... పింక్ కలర్ చుడీదార్‌లో హైహీల్స్ టకటక లాడించుకుంటూ అడుగు పెట్టింది హిమబిందు. "అమ్మయ్య అదిగో బిందు వచ్చేసింది" అన్నారు రామారావుగారు. ఆమె అందంలో సౌందర్యని మించి ఉంది. ఐనా అందాలు ఇంద్రధనుస్సులో రంగుల్లాంటివి. మునిషిదొక అందం. కానీ అన్ని రంగులకీ మూలం స్వచ్ఛమైన తెలుపు. అలాంటి స్వచ్ఛమైన మనసు కోసమే అన్వేషణ సాగాలి. భరత్ అన్వేషణ దానికోసమే. బాహ్య సౌందర్య శిఖరాల్లోంచి ఆమె అంతఃసౌందర్యపు లోతులు తెలుసుకునే ప్రయత్నంలో అతను ఉండగా "మీ గురించి డాడీ మొన్ననే చెప్పారు. హైదరాబాద్‌లో జాబ్ అటగా.

## నయనతారా? మజాకా!!

*నయనతార ఎప్పుడూ ఏదో విశేషంతో వార్తల్లో వ్యక్తి అవుతుంది. తాజాగా ఆమె చేసిన సంచలనం ఏంటంటే- అజిత్ హీరోగా నటించిన తమిళ చిత్రం 'బిల్లా'లో బికినీతో కనిపించడం. అందచందాలు ఆరేయడంలో నయనతార తీరు తెలిసిన వాళ్లకి మరీ ఇంతగా బికినీలో సైతం తెరపై కనిపించడానికి వెనకాడలేదంటే కాస్త ఆశ్చర్యంగానే అనిపించకమానదు. ఎప్పటికప్పుడు ఇలా సంచలనం సృష్టిస్తేనే కదా క్రేజ్ దాంతోపాటే 'కరెన్సీ' వచ్చేది!*

అన్నట్టు ... మీ శాలరీ ఎంత?" వసపిట్టలా మాట్లాడదం మొదలెట్టింది బిందు.

ఆమె నుంచి అంత త్వరగా ఆ ప్రశ్న ఊహించని భరత్ తత్తరపాటుని కప్పిపుచ్చుకుంటూ "న...న...నలభై వేలు" అన్నాడు బెరుగ్గా.


"హు! మీ క్వాలిఫికేషన్‌కి అదా జీతం! అందుకే అన్నారు డర్టీ ఇండియా అని!" సోఫాలో కాలుమీద కాలు వేస్కుని కూర్చుని ఇండియాని తిడుతున్న హిమబిందులో అందం కాస్త తగ్గిపోయినట్టనిపించింది భరత్‌కి ఆ క్షణాన.

"అసలు బిందుకి అమెరికా సంబంధమే చూద్దామనుకున్నానోయ్! కానీ ఈ రోజుల్లో ఎన్.ఆర్.ఐ పెళ్లికొడుకుల ఆగడాలు టీవీల్లో చూస్తున్నాం కదా. ముక్కు, ముఖం తెలియని ఫ్యామిలీలో పిల్లనిచ్చి తప్పులో కాలేస్తానని భయపడుతుండగా మీ నాన్న చాలాకాలం తర్వాత కలిశేడు. అంతా మన అదృష్టం, తల రాతానోయ్. నీలాంటి బుద్ధిమంతుడు అల్లుడుగా వస్తానంటే కట్నం ఎంతైనా ఇస్తా. మొహమాటం లేకుండా అడిగేయ్. మీ నాన్న ఎలాగా అడగలేడనుకో. నాకు తెలుసు?" భరత్ పక్కనే కూర్చుని చనువుగా భుజంమీద చేయేస్తూ అన్నారు రామారావుగారు.

"అన్నట్టు... మనిద్దర్నీ అమెరికాలో సెటిల్ చేస్తానంటున్నారు మా మామయ్య! తెల్సా!" అప్పుడే పెళ్లయిపోయినట్టు ఏకవచనంలోకి దిగింది బిందు.

ఆశ్చర్యంగా చూశాడు భరత్. "అమెరికాలో మా మామయ్య చాలా కాలంగా ఉంటున్నారు. బోల్డంత ఇన్‌ఫ్లుయన్స్. మీ గురించి చెప్పగానే మూడు నెలల్లోగా మనిద్దరికీ మంచి జాబ్స్ చూస్తానన్నారు. మన హనీమూన్ కూడా అక్కడేనట" కాస్త సిగ్గుగా చివరి మాట చెప్పింది లోగొంతుకతో.

చూపులే కాలేదు. హనీమూన్ స్పాట్ డిసైడైపోయిందా! బుర్ర వేడెక్కిపోయింది భరత్‌కి. ఇక లాభం లేదు. తన అభిప్రాయాలు చెప్పాల్సిన టైమ్ వచ్చింది. గొంతు సవరించుకున్నాడు "అదేంటి అంకుల్. మేం అమెరికా వెళ్లి సెటిలైపోతే మిమ్మల్ని, మా పేరెంట్స్‌నీ ఎవరు చూస్తారు? ఈ దేశంలో సంపాదించిన స్కిల్స్, ట్యాలెంట్స్ ఈ దేశానికే వినియోగిస్తే దేశం డెవలప్ అవుతుంది కదా. డబ్బులెక్కువొస్తాయని స్వార్థంతో అందరం ఆలోచిస్తే మనం ఎప్పటికి డెవలప్ అవుతాం? గాంధీ, నెహ్రూ లాంటి మహనీయులు ఫారిన్‌లో సెటిలయిపోయి ఉంటే మనకి స్వాతంత్ర్యం వచ్చి ఉండేదా? నేనంతటివాణ్ణని చెప్పను కానీ ఇండియాలో ట్యాలెంట్ ఉన్నవాళ్లకి జాబ్స్, జీతాలు బాగానే ఉన్నాయి. నా జీతంతో నా భార్య, బిడ్డల్ని, తల్లిదండ్రుల్ని ఏ లోటూ లేకుండా చూసుకోగలను. దేహీ అంటూ పరాయి దేశం ఎందుకెళ్లాలి?" ఆవేశంగా ప్రశ్నించాడు భరత్.



"హియర్ హియర్!" ఎగతాళిగా చప్పట్లు చరుస్తూ ఏదో అనబోతున్న బిందుని కళ్లతోనే వారిస్తూ రామారావుగారు అందుకున్నారు.

"చూడు భరత్. జీవితం సినిమా కథ కాదు. దేశం నీ బాగోగులు చూడదు. నీ బాగోగులు నువ్వే చూస్కోవాలి. బాగా సంపాదించాలి. వృద్ధులం మా గురించి ఆలోచించి మీ బంగారు భవిష్యత్ పాడుచేస్కోకండి. మీ నాన్న ఒట్టి సత్తెకాలపువాడు. వాడి ఐడియాలన్నీ నీకు ట్రాన్స్‌ఫర్ చేసినట్టున్నాడు. వాడి ప్రిన్సిపుల్స్ వాడికేం మిగిల్చాయి? సొంత ఇల్లు కూడా కట్టుకోలేకపోయాడు. నువ్వైనా కాస్త తెలివిగా ఉండు. నువు 'ఊ' అంటే అన్ని ఏర్పాట్లూ నే చూస్కుంటా."

"ఇంతకీ ఏంటంటారు. ఇలాగే ఇండియాలో పడుంటారా!" విసుగ్గా అడిగింది బిందు. తొలిచూపులోనే ఆమెని ఆకర్షించాడు భరత్. కానీ అతని 'బూజు పట్టిన భావాలే' ఓ పట్టాన కొరుకుడు పడడం లేదు.

చివరగా రామారావుగారు అల్టిమేటం ఇచ్చేరు.

"ఒక్క మాట భరత్. మా అమ్మాయికి నేను ఇంతకంటే మంచి సంబంధమే తేగలను. కానీ వచ్చిన అదృష్టం కాదనుకునే ముందు నువ్వే ఆలోచించుకోవడం మంచిది. నీ కారణంగా మీ నాన్న, నేను బంధువులం కావాలనుకున్నాం. తర్వాత నీ ఇష్టం" ఆ మాటలకి భరత్ కాసేపు ఆలోచిస్తూ ఉండిపోయాడు.

"మీరు, మా నాన్నగారు నా కారణంగా బంధువులవుతారు. వస్తాను మావయ్యా!" అంటూ భరత్ సెలవు తీసుకుంటుంటే బిందు ముఖం వెలిగిపోయింది. 'ఏమనుకున్నావ్ మనీ పవర్ అంటే!' అన్నట్టు కూతురికేసి చూస్తూ కళ్లెగరేశారు రామారావుగారు. వెళ్లిపోతున్న భరత్‌కి తోటలో ఎదురైంది సౌందర్య.

"బావగారూ! ఇంతకీ అక్క నచ్చిందా! ఎందుకు నచ్చదులెండి. నేనే నచ్చగా లేనిది!" అంటూ చిలిపిగా నవ్వింది.

"జోక్స్ చాల్లేగానీ నేను చదివిన స్కూలుకి పాతిక వేలు విరాళంగా ఇద్దామనుకుంటున్నాను. ఆ సంగతి మీ నాన్నగారితో మాట్లాడాలి. ఫోన్ నెంబర్ ఇవ్వవా!"

"అమ్మో! బావగారు చాలా ఆదర్శపురుషులే!" అభినందిస్తూ నెంబర్ ఇచ్చింది సౌందర్య.

★ ★ ★

"నాన్నగారూ, బిందు నాకు బాగా నచ్చింది. పైగా రామారావు అంకుల్ మా ఇద్దర్నీ ఫారిన్ పంపిస్తానన్నారు. మీకు నెలనెలా బోల్డు డాలర్స్ పంపిస్తాను. మీరు, రామారావు అంకుల్ బంధువులయిపోవట్టే..." భరత్ ఊదరగొడ్తుంటే విశ్వనాథం, వసుంధర మొహమొహాలు చూసుకున్నారు.

"అయితే... మమ్మల్ని వదిలి అమెరికా వెళ్లిపోవాలని డిసైడ్ అయిపోయావా?" రుద్ధకంఠంతో అడిగింది వసుంధర.

పెద్దగా నవ్వేసి, జరిగిన సంభాషణ అంతా చెప్పేడు భరత్. అనుకోకుండా ఎదురైన సౌందర్య తన మనసులో తిష్ట వేసుకున్న విషయమూ చెప్పేడు.

"అమ్మయ్య. ఐతే ఇకనేం. ఎలాగైతేనేం రామారావు అన్నయ్యకి బంధువులం అయినట్టేగా. సౌందర్య వాళ్ల నాన్నగారికి ఫోన్ చేసి ముహూర్తాల విషయం మాట్లాడండీ!" ఆనందంగా భర్తతో అన్నది వసుంధర.

★

## 'డాన్'ల పోటీ?

దాదాపు ముప్పయ్యేళ్ల క్రితం వచ్చిన అమితాబ్ 'డాన్'కి కొన్ని మార్పులతో షారుఖ్ హీరోగా కొత్త 'డాన్' వచ్చింది. ఫర్హాన్ అఖ్తర్ దర్శకత్వంలోనే ఈ కొత్త డాన్‌కి సీక్వెల్ కూడా నిర్మాణం కాబోతోందిట. ఇదే సమయంలో అమితాబ్‌తో పాత డాన్‌కి సీక్వెల్‌ని నిర్మించే సన్నాహాలు చేస్తున్నారట అలనాటి 'డాన్' నిర్మాతలు. ఇందుకు 'బిగ్-బి' నుంచి గ్రీన్ సిగ్నల్ కూడా వచ్చిందనేది తాజా సమాచారం. అమితాబ్-షారుఖ్‌ల మధ్య 'డాన్'ల పోటీ అన్నమాట!